

బహిరన్‌దిబ్బలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## క్రాంతి గెలవాలి.. అభివృద్ధి కొనసాగాలి

### ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నేతలు

అల్లాదుర్గం, నవంబర్ 9 : క్రాంతి గెలవాలి.. అభివృద్ధి కొనసాగాలని అల్లాదుర్గం ఎంపీపీ అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండంలోని బహిరన్‌దిబ్బ,గొల్ల కుంట తండాలో బీఆర్‌ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్ స్థానంలో ఉందని, మరింత అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ అభ్యర్థి క్రాంతి కిరణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు,ఎంపీటీసీ దశరథ్, నాయకులు లేకి రమేశ్, శివరాం రాథోడ్, నర్సప్ప, దుర్గయ్య, సూర్య ప్రకాశ్, తదితరులు ఉన్నారు.



నడిమితండాలో ప్రచారం చేస్తున్న నేతలు

## నాటిన మొక్కలను సంరక్షించాలి



మాట్లాడుతున్న ఏపీడీ విరోజా

అల్లాదుర్గం, నవంబర్ 9 : నాటిన మొక్కలను సంరక్షించాలని ఏపీడీ విరోజా స్పష్టం చేశారు. 2022-2023 సంవత్సరానికి గానూ ఉపాధి హామీ పథకం కింద అల్లాదుర్గం మండలంలో చేపట్టిన పనులకు సంబంధించి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని గురువారం స్త్రీశక్తి భవన్‌లో నిర్వహించారు.మండంలోని పలు గ్రామాల్లో హరితహారం కింద నాటిన మొక్కలు ఎండిపోయినట్లు సామాజిక తనిఖీ బృందం అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీహరి, ఎంపీడీవో శంకర్, అధికారులు రమాకాంత్, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

## చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన అవసరం

నారాయణఖేడ్, నవంబర్ 9: చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండడం అవసరమని నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీధ ర్ అన్నారు. గురువారం నారాయణఖేడ్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. చట్టాల గురించి అందరికీ తెలిసినప్పుడే నేరాలను నియంత్రించే అవకాశం ఉంటుందన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చట్ట ప్రకారం నేరమని, అటువంటి నేరాలకు శిక్షలు అమలవుతాయన్నారు. జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 17 నామినేషన్లు దాఖలు

నారాయణఖేడ్, నవంబర్ 9: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల స్వీకరణకు గడువు దగ్గర పడడంతో నామినేషన్ల దాఖలు ఊపందుకున్నది. గురువారం ఒక్కరోజే 17 సెట్ల నామినేషన్లు దాఖలైనట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో వెంకటేశ్ తెలిపారు. ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి కూతురు శ్రేయారెడ్డి తన పేర ఒక సెట్ నామినేషన్‌ను దాఖలు చేశారు.

# 'సువిధా'లో అనుమతులు పొందవచ్చు

- ప్రతి పౌరుడి ఆయుధం సి- విజిల్ యాప్
- టోల్ ఫ్రీ 1950కి డయల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా



మెదక్ జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా

మెదక్, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ): సువిధ ఆన్ లైన్ పోర్టల్‌ను మెదక్ జిల్లా ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నియమావళిలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, పబ్లిక్ మీటింగ్‌లు, ర్యాలీలు, వివిధ ప్రచార వాహనాలు, తాత్కాలిక పార్టీ కార్యాలయాలు, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు, బ్యారికేడ్లు, హెలికాప్టర్ లాండింగ్ లాంటి అన్ని రకాల అనుమతుల కోసం సువిధా ఆన్‌లైన్ పోర్టల్‌లో దరఖస్తు చేసుకుని అనుమతి పొందాలని పేర్కొన్నారు. సరైన వివరాలు పొందుపరిచిన రాజకీయ పార్టీల అభ్యర్థుల దరఖాస్తులు 48 గంటల్లోనే అనుమతి పొందుతాయని తెలిపారు.

**ప్రతి పౌరుడి ఆయుధం సి-విజిల్ యాప్**

ఓటర్లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులు పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వారి లైవ్ ఫొటోలు, వీడియోలు తీసి సి -విజిల్ యాప్‌లో పంపాలి. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై వంద నిమిషాల్లో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారు. లైవ్ ఫొటోలు, వీడియోలు తీసేటప్పుడు, అప్‌లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్‌లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమెటిక్‌గా లోకేషన్ నమోదు అవుతుందన్నారు. సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసినా, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలు, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించినా, ఇతర ఎన్నికల ఉల్లంఘనపై పంపాలి. యువత సి-విజిల్ యాప్‌ను ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలు, ఉల్లంఘనలను తమ దృష్టికి తీసుకుని రావాలి. 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలోని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం నుంచి సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై పర్యవేక్షణ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్లను గోప్యంగా ఉంచుతారన్నారు. సి-విజిల్ యాప్‌ను తమ ఫోన్లలోని ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని తమ చుట్టు పక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్‌లోడ్ చేయాలన్నారు. సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి వంద నిమిషాల్లో చర్య లు తీసుకుంటామని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీ లు, లేదా అభ్యర్థులు చేసే ప్రలోభాలు నగదు, మద్యం, చీరలు, వస్తువుల లాంటి సంబంధించిన ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ కి ఫోన్‌లో సమాచారం ఇవ్వాలని, 24 గంటలు అందుబాటులో ఉంటుందని, ప్రజలు సంప్రదించాలని పేర్కొన్నారు.

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

### టెక్మాల్ మండలంలో నేతల ప్రచారం



అచ్చనపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

టెక్మాల్, నవంబర్ 9 : తెలంగాణ జీవన విధానం కేవలం కేసీఆర్ హయాంలోనే మెరుగైందని మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప అన్నారు. గురువారం మండలంలోని అచ్చనపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్‌కు మద్దతుగా మం డల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ప్రధాన కార్యదర్శి అవినాశ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజాగౌడ్, జిల్లా బీఆర్‌ఎస్ యువత కార్యదర్శి భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీను, నాయకులు రవి, సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్కా.. సారును గెలిపించాలి

- ప్రచారంలో దూసుకుపోతున్న పద్మావతి క్రాంతికిరణ్
- అందోల్ - జోగిపేటలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం



జోగిపేటలో ప్రచారం చేస్తున్న చంటి పద్మావతిక్రాంతికిరణ్

అందోల్, నవంబర్ 9: అక్కా కారుకు ఓటేయాలే.. మల్లొ క్క పారి కేసీఆర్ సారును గెలిపియాలే అంటూ అందోల్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్ సతీమణి పద్మావతి గురువారం అందోల్-జోగిపేటలోని పలు వార్డు ల్లో స్థానిక కౌన్సిలర్లు, నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ చిరు వ్యాపారులు ప్రజలతో ముచ్చటించారు. అక్కా మీ ఓటు మీ తమ్ముడు క్రాంతికిరణ్‌కు వేయాలి.. మళ్లీ రాష్ట్రం లో కేసీఆర్‌ను సీఎం చేయాలి అంటూ ఆకట్టుకున్నారు. ఈ నెల 30 జరుగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి స్థానిక అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్లు సుమిత్రాసత్యం, భవానీనాగరత్నం గౌడ్, ధనలక్ష్మీఅనిల్, భాగ్యలక్ష్మి లక్ష్మణ్, మాధవీవెంకటేశం, నాయకులు శ్రీధర్, వెంకటేశం, శంకర్, మహేశ్‌యాదవ్, నవీన్, షకీల్ పాల్గొన్నారు.

**క్రాంతి కిరణ్ హయాంలోనే అభివృద్ధి**

వట్‌పల్లి, నవంబర్ 9 : అందోల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చంటి క్రాంతిను ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని రైతుబంధు అధ్యక్షుడు అశోక్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని నాగులపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకూ వెళ్లి ఓటర్లకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు, అభివృ ద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ స ర్పంచ్ నారాయణగౌడ్, గ్రామ అధ్యక్షుడు నరేశ్‌గౌడ్, మండ ల ప్రధాన కార్యదర్శి శివాజీరావు నాయకులు పద్మారావు, రాజేశ్వర్‌గౌడ్, మధు, యాదమ్మ పాల్గొన్నారు.



అందోల్ : ప్రచారంలో బజ్జీలు వేస్తున్న పద్మావతి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్




WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.